క్లుప్తంగా

సెమినార్ బ్రోచర్ ఆవిష్కరణ



తెయూ(డిచ్‌పల్లి): తెయూలో బాబూ జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 5న 'భారత సమ్మిళిత వృద్ధి' అనే అంశంపై నిర్వహించనున్న సెమినార్ బ్రోచర్‌ను వీసీ యాదగిరి రావు, రిజిస్ట్రార్ యాదగిరి బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వీసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెయూలో బాబూ జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ మామిడాల, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్, బీసీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్ ఆరతి, ఎస్సీ సెల్ డైరెక్టర్ వాణి, వుమెన్ సెల్ డైరెక్టర్ భ్రమరాంబిక పాల్గొన్నారు.

ఆటిజంపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: మారుతినగర్‌లోని స్నేహ సొసైటీలో బుధవారం ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. మానసిక వైద్య నిపుణులు రవితేజ మాట్లాడుతూ.. ఆటిజం ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందన్నారు. ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డాక్టర్ వికాస్ మాట్లాడుతూ.. ఆటిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారన్నారు. సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపల్ రాజేశ్వరి, బాబాగౌడ్, వీరేశం పాల్గొన్నారు.

విద్యార్థులపై అక్రమ కేసులు సరికావు



నిజామాబాద్ అర్బన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయంపై నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపడం సరికాదని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజా పంథా) నిజామాబాద్ నగర కమిటీ నాయకులు అన్నారు. వెంటనే విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వారు అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు సుధాకర్, గణేష్, సాయిబాబా, రవి తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



మోపాల్: మండల కేంద్రంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రంను మోపాల్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి ప్రారంభించారు. అంతకుముందు సొసైటీలో సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కార్యదర్శి సాయిచంద్ నివేదికను చదివి వినిపించారు. వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లు ఉమాపతి రావు, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సాయిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో సిరికొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ చెల్లెం గంగాధర్, ఐకేపీ కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మహిపాల్ ప్రారంభించారు. కొండూర్‌లో ఐకేపీ కేంద్రాన్ని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, గోప్య తండాలో తూంపల్లి సొసైటీ చైర్మన్ రాములునాయక్ ప్రారంభించారు.మాజీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు సురేష్‌రెడ్డి, మల్లేష్ యాదవ్, భాస్కర్‌రెడ్డి, సాయారెడ్డి, సదానందొరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

సిరికొండ: మండలంలో పదవ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో 569 మంది విద్యార్థులకు గాను మొదటి రోజు ఒక విద్యార్థి, చివరి రోజు ఒక విద్యార్థి పరీక్షలకు గైర్హాజరయ్యారు.

సారంగాపూర్‌ను పట్టించుకునే వారేరి?

- అధ్వానంగా పరిసరాలు
- విస్తరణకు నోచుకోని రహదారి



సారంగపూర్‌లోని నిజామాబాద్-బోధన్ రోడ్డుపై ఏర్పడిన గుంత

నిజామాబాద్ రూరల్: నగర మున్సిపల్‌లో విలీనమైన సారంగాపూర్‌ను పట్టించుకునే వారు కరువయ్యారు. స్థానికంగా ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

సారంగాపూర్‌లో స్థానికంగా ఎన్నో సమస్యలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికంగా పారిశుధ్య సమస్య నెలకొందంటున్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాల పరిశుభ్రంగా లేక దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోధన్-నిజామాబాద్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన పెద్ద గుంతలు రాత్రివేళ్లలో ప్రయాణించే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. చెత్త సేకరణ కోసం ప్రభుత్వం అందించిన బండ్లు నిరుపయోగంగా మారడంతో పనికిరాకుండా మారాయి. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న హరితహారం మొక్కలకు, మొక్కల మధ్య ఉన్న చెత్తను శుభ్రపరచడానికి అధికారులు దృష్టి సారించడం లేదు. అలాగే పలుచోట్ల హరితహారం మొక్కలకు నీరందక ఎండిపోతున్నాయి. జిల్లా కేంద్రం నుంచి సారంగాపూర్ శివారు వరకు డబుల్ రోడ్డు మంజూరైనా పనులు ఇంకా ప్రారంభం కాలేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సారంగాపూర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.





సారంగాపూర్‌లో వృథాగా మారిన చెత్తసేకరణ బండ్లు.. అధ్వానంగా మారిన పరిసరాలు

అధికారులు పట్టించుకోవడం లేదు..

సారంగాపూర్‌లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రతను అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

–అక్బర్ నవాజుద్దీన్, సారంగాపూర్

హామీలన్నింటిని అమలు చేస్తున్నాం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



మైలారంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ధర్పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నింటిని అమలు చేస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు, కేశారం, మైలారం, చల్లగర్గ, డీబీ తండా , దుబ్బాక, రేకులపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూములపై బీఆర్ఎస్, బీజేపీ అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. సన్న బియ్యం పథకం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నాయకులు నరేష్, ఆర్మూర్ బాలరాజ్, నర్సయ్య, గంగారెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషిచేయాలి



నగరంలో ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ సిటీ: భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశవేణు అన్నారు. జిల్లాకేంద్రంలోని పలు డివిజన్లలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జైబాపు- జై భీమ్- జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పులాంగ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరంలో పాదయాత్రలు నిర్వహించారు. ఆర్ఆర్ చౌరస్తాలోని హనుమాన్ మందిరం సమీపంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. ఆర్ఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. హనుమాన్ మందిరం ఎదురుగా కాంగ్రెస్ జెండా కోసం గద్దె నిర్మించారు. దాంతో స్థానిక యువకులు, బీజేపీ యువకులు గద్దె నిర్మించడంపై అభ్యంతరం తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. నాయకులు శేఖర్‌గౌడ్, రత్నాకర్, విజయ్‌పాల్‌రెడ్డి, ఆకులశ్రీశైలం, సాయిరెడ్డి, సంపత్, రూపేష్‌రెడ్డి, వేణురాజ్, గోపి, ఉషా, సంతోష్, మధు, ప్రమోద్ తదితరులున్నారు.

హెచ్‌సీయూ భూముల విక్రయంపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి



తెయూ క్యాంపస్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీయూ భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం వివిధ కళాశాలల తరగతులు బహిష్కరించారు. హెచ్‌సీయూ భూముల అమ్మకం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి, దహనం చేశారు. అనంతరం ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడుశివ మాట్లాడుతూ.. వర్సిటీ భూములను కాపాడాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడిచేయడంతో పాటు అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు. నాయకులు అమృతాచారి, సాయికుమార్, సమీర్, అశోక్, అజయ్, అనిల్, పృథ్వీ, రోహన్, నరేందర్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..



మాట్లాడుతున్న తెయూ ఏఐఎస్ఎఫ్ నాయకులు

హెచ్‌సీయూ భూములను వేలం ద్వారా అమ్మాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని తెయూ ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ సంజీవ్ డిమాండ్ చేశారు. తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్‌సీయూలో భూములను చదును చేస్తున్న జేసీబీలను అడ్డుకునేందుకు యత్నించిన విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదన్నారు. భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు చందు, చత్రు, భార్గవ్, అజయ్, సుజాత, అమృత ఉన్నారు.

ఆధ్యాత్మికం

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



నిజామాబాద్ రూరల్: నగరంలోని హమాల్‌వాడి సంతోషిమాత సాయిబాబా ఆలయ పునఃనిర్మాణ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అర్చకులు శ్రీధర్‌శర్మ, శ్రీనివాస్‌వర్మ, ప్రమోద్‌శర్మ, ఆలయ ఈవో శ్రీరాంరవీందర్‌గుప్త, జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



నిజామాబాద్‌రూరల్: మండలంలోని గుండారం రామాలయంలో బుధవారం శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. విఠల్ శర్మ, నాగభూషణం,రాజు,గ్రామపెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి



పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు, అధికారులు

నిజామాబాద్ అర్బన్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని పలువురు వక్తలు అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకనగర్‌లో గల పాపన్నగౌడ్ విగ్రహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ పోరాటాలను కొనియాడారు. గీత కార్మికులు ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, గంగాధర్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణగౌడ్, మారయ్య గౌడ్, లక్ష్మణ్ గౌడ్, రత్నాకర్ గౌడ్, తాళ్లపల్లి రాజా గౌడ్, సేపూరి సుమన్ గౌడ్, నాగరాజు గౌడ్ బండి సాయా గౌడ్ మాజీ కార్పొరేటర్ ఉమా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి





నగరంలో మాట్లాడుతున్న దిలీప్‌కుమార్.. నడిపల్లి జీపీ కార్యదర్శిని సన్మానిస్తున్న అధికారులు

నిజామాబాద్ సిటీ: ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఆడిటోరియంలో బుధవారం డిప్యూటీ కమిషనర్ గంగిశెట్టి రాజేంద్రకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్యాంకుమార్ పదవీ విరమణ సందర్భంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారిని సన్మానించి, వారి సేవలను కొనియాడారు. బల్దియా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదని జిల్లా కార్మిక శాఖాధికారి, డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి యోహాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఎల్‌జీ గార్డెన్స్‌లో బుధవారం నడిపల్లి జీపీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా యోహాన్ మాట్లాడుతూ.. కిషన్‌రావు సేవలను కొనియాడారు. అనంతరం కిషన్‌రావు దంపతులను సన్మానించారు. డీఎల్‌పీవోలు శ్రీనివాస్, నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, సూపరింటెంట్ నివేదిత, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి రజత్, మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, చిన్నోళ్ల నర్సయ్య, మాజీ సర్పంచి కులాచారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో కేంద్రం వాటానే అధికం



ధర్పల్లిలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

ధర్పల్లి/మోపాల్: పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సన్నబియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటానే అధికంగా ఉందని బీజేపీ నాయకులు అన్నారు. ధర్పల్లి, బోర్గాం (పి) 5వ డివిజన్‌లో బుధవారం రేషన్ లబ్ధిదారులకు బీజేపీ నాయకులు సన్న బియ్యం పంపిణీపై అవగాహన కల్పించారు. లబ్దిదారుడికి అందించే 6కిలోల బియ్యంలో 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 1కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. నాయకులు మహిపాల్ యాదవ్, కర్క గంగారెడ్డి, పాల్దె గంగాదాసు, మహేష్, పెంటన్న, రాము రాజశేఖర్ ,గంగాధర్, తిరుపతి, దండు శ్రీకాంత్, రాజశేఖర్ రెడ్డి, నాయకులు తోట శాస్త్రి, తొపారం భాస్కర్, మీరుదొడ్డి శివశంకర్, రచ్చ ఆనంద్, కల్లేడ భాస్కర్, శ్రీకాంత్ రెడ్డి, బంటు నిఖిల్, రాకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



శ్రద్ధానంద్‌గంజ్‌లో బియ్యం అందజేస్తున్న నేతలు

సుభాష్‌నగర్: నగరంలోని శ్రద్ధానంద్‌గంజ్, గోశాల భవన్ రేషన్‌దుకాణాల్లో బుధవారం 4లో సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ నాయకుడు సాయికుమార్ ప్రారంభించారు. నాయకులు సుధాకర్, మనోహర్, వినోద్, వీరేందర్, రాజేందర్ ఉన్నారు.

సిరికొండ: మండలంలోని కొండూర్ రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌రెడ్డి, రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్ నగర్: నగరంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కరెంట్ కోత ఉండనున్నట్లు తెలిపారు. గాజులపేట్, దారుగల్లి, శివాజీ నగర్, న్యాల్‌కల్ రోడ్, సాయినగర్, ఆనంద్‌నగర్, నాగారం, ఇంద్రాపూర్, బాబాన్ సాహెబ్, ఆర్‌జీకే క్వార్టర్స్, మాలపల్లి, శాంతినగర్, హమ్మీ కాలనీ, అహ్మదీ బజార్, శంభుని గుడి ఏరియాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	93,900	వెండి(కిలో)	1,05,000
22 క్యారెట్స్	86,672	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	12	24
కాకరకాయ	50	90	గోబిపువ్వు	40	60
వంకాయ	12	24	బీట్‌రూట్	20	40
పాలకూర	25	50	కరివేపాకు	70	120
మెంతికూర	60	90	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.45, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	వీర ధీర శూరన్(తెలుగు)-10.50, 7.40
	రాబిన్‌హుడ్(తెలుగు)-1.40
	ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
స్క్రీన్-3	వీర ధీర శూరన్(తెలుగు)-1.30
	రాబిన్‌హుడ్(తెలుగు)-4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రాబిన్‌హుడ్(తెలుగు)-10.10, 1.20, 4.30, 7.40, 10.50
స్క్రీన్-2	ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-10.10
	కోర్ట్(తెలుగు)-1.45
స్క్రీన్-3	వీర ధీర శూరన్-పార్ట్-2 -10.05, 4.10, 7.30, 10.50
	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-1.25
స్క్రీన్-4	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.00
	ఎల్-2 ఎంపురాన్ -12.45, 7.25, 11.00
	కోర్ట్(తెలుగు)-4.20
లలితామహల్	కోర్ట్, దేవి రాబిన్‌హుడ్
నటరాజ్	షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్క్వేర్

సంక్షిప్తం

ముగిసిన యోగా శిబిరం



నిజామాబాద్ రూరల్: ఆదర్శనగర్‌లో విశ్వహిందూ పరిషత్ ఇందూర్ ఆధ్వర్యంలో పది రోజులుగా నిర్వహించబడిన ఉచిత యోగా శిబిరం బుధవారం ముగిసింది. ఈసందర్భంగా నిర్వాహకులు హోమం నిర్వహించారు. శిబిరంలో 50 మంది శిక్షణ పొందారని పతంజలి యోగా సమితి ఇందూరు జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న అన్నారు.

డ్రెయినేజీలో దిగబడ్డ లారీ



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం కేశాపూర్ గ్రామానికి వెళ్తున్న గన్ని బ్యాగుల లారీ బుధవారం గ్రామ స్వాగత తోరణం వద్ద డ్రెయినేజీలో దిగబడింది. దీంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

6నుంచి సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలో ఈనెల 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు సీఐటీయూ నాయకులు రమేష్, నూర్జహాన్ తెలిపారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో . బుధవారం వారు వర్క్‌షాపు నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

బీసీల పోరు గర్జనలో జిల్లా నేతలు



నిజామాబాద్‌నాగారం: ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జన సభలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా నేతలు పాల్గొని నిరసన తెలిపారు. నాయకులు దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, కరిపె రవీందర్, చంద్రమోహన్ శ్రీలత, చంద్రకాంత్, సిరివేణు, సంతోష్, వాల్మీకి నరేష్, మురళి, అజయ్, వాసం జయ తదితరులు పాల్గొన్నారు

హెచ్‌సీయూ భూముల వేలాన్ని విరమించుకోవాలి

సుభాష్ నగర్: రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను వేలం వేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని సామాజిక వేత్త, అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సన్నీ కుమార్ రాపాక ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆందోళనలో అరెస్టయిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలన్నారు. అభివృద్ధి కోసం అడవులను నరకొద్దని, వృక్ష సంపద నాశనమైతే, భవిష్యత్ తరాలకు జీవనం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రదీప్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899